ANDHRA BHOOMI ... Grams: "BHOOMI"
SECUNDERABAD, ANDHRA PRADESH Phone: Editorial—72127 Office—Three Lines—72126 Regd. H. 309

Date = 18-9-71

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి

ఎడిటర్: గోరాశాస్త్రి

112467

సంపుటి 11 : సంచిక 340 • సికిందరాబాద్ 18—9—1971 శనివారం • 6 పేజీలు : 13 పైసలు

పాదరక్షలు ఎవరికైన ఏ సందర్భంలోనైన తగియున్నవి
పుట్ వియర్
ఆబిడ్ సర్కిల్, స్టేషన్ రోడ్డు ఫోన్: 51944
Metro FOOTWEAR
(Khan & Sons)

ఉదయం *
మీనాక్షి పంపులు, మోటార్లు
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే ఆమోదింపబడినది
Sales Branch: MEENAKSHI INDUSTRIES, Secunderabad, Phone No. 72996
5-1-526/2, Hill Street, Ranigunj
(ARTEX)

కాంగ్రెస్‌లో విలీనానికి ప్రజాసమితి నిర్ణయం

తెలంగాణా సమస్య పరిష్కారానికి ప్రధాని ఇందిరాగాంధీ ఇచ్చిన హామీపట్లపరిపూర్ణవిశ్వాసప్రకటన

హైదరాబాద్ సెప్టెంబర్ 17

అధికార కాంగ్రెస్‌లో తెలంగాణ ప్రజాసమితిని విలీనం చేయడానికి సమితి కేంద్ర కార్యవర్గం నేడు ఏకగ్రీవంగా నిర్ణయించినది

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ అధికార కాంగ్రెస్ అధ్యక్షులు డి. సంజీవయ్య ఆహ్వానాన్ని పురస్కరించుకొని సమితి కేంద్ర కార్యవర్గం ఈ నిర్ణయాన్ని తీసుకున్నది

ప్రజాసమితి కేంద్రకార్యవర్గం ఈ రోజు ఆమోదించిన తీర్మానం రేపు ఉదయం సమితి స్టేట్ కౌన్సిల్ సమావేశంలో పరిశీలనకు రాగలదు

ప్రధానితో సంప్రతి పూర్తి ముగించుకొని నేటి ఉదయం ఢిల్లీనుండి తిరిగి వచ్చిన ప్రజాసమితి అధ్యక్షుల డాక్టర్ ఎం. చెన్నారెడ్డి ఢిల్లీపర్యటన వివరాలను కార్యకర్తలకి తెలిపారు.

ప్రజాసమితి కార్యవర్గం నేడు మూడు గంటలు సేపు సమావేశమైనది

డాక్టర్ చెన్నారెడ్డి పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ప్రజాసమితి విలీనం తీర్మానాన్ని ఆమోదించిన మీదట ప్రధాని ప్రతిని ఎఐసిసికి పంపుతామని తెలియజేశారు

ఈ తీర్మానాన్ని ఎఐసిసి గుర్తింపరంలో తెలంగాణా ప్రజాసమితి సభ్యులు అధికార కాంగ్రెస్ సభ్యులు అవుతారని కాంగ్రెస్ అధ్యక్షులకి తాము ఈ తీర్మానాన్ని పంపిస్తామని ఆయన తెలిపారు

ప్రజాసమితి కార్యవర్గం ఆమోదించిన తీర్మానంలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీపై పూర్ణ విశ్వాసాన్ని వ్యక్తం చేశారు తెలంగాణా సమస్య పరిష్కారానికి ఆమె ఇచ్చిన హామీపట్ల విశ్వాసాన్ని ప్రకటించారు

తెలంగాణా ప్రజల ప్రయోజనాల పరిరక్షణకై సంప్రదింపులలో కేర్కొన్న అంశాలను ప్రధాని గుర్తించి తీసుకోవలసిన చర్యలు తీసుకొనగలరని ప్రజాసమితి కార్యవర్గం విశ్వాసాన్ని ప్రకటించింది

లోక్‌సభ అర్ధాంతర ఎన్నికలకు ముందు సమితి ప్రకటించిన ఎన్నికల వాగ్దానానికి అనుగుణంగా ఈనిర్ణయం జరిగినదని డాక్టర్ చెన్నారెడ్డి తెలిపారు

భారత యూనియన్‌లో తెలంగాణా పాంతానికి ఎత్తుక రాష్ట్రప్రతి పత్తి సాధించడమే ప్రజాసమితి లక్ష్యమని అరాంతర ఎన్నికల సందర్భంగా ప్రజాసమితి వాగ్దానం చేసినది

పత్రికా విలేకరుల అర్ధాంతర ఎన్నికల సందర్భంగా చేసిన వాగ్దానం మాట ఏమిటని అడుగగా ఈ కీలక ప్రయోగం ద్వారా ఎత్తుక రాష్ట్రాంతర లక్ష్యాన్ని [illegible] తీర్మానాన్ని ఆమోదించిన మీదట ప్రధాని ప్రతిని ఎఐసిసికి పంపుతామని డాక్టర్ రెడ్డి అన్నారు

సమైక్య రాష్ట్రంలో ఈ ప్రయోగం విఫలమయ్యే పక్షంలో పరిస్థితిని పునరాలోచించుకొనవచ్చునని సమితి పేర్కొనిందని అశాలు పార్టీ లోని మొదటి కాజాలో ఈ విషయాన్ని పేర్కొన్నామని ఆయన వివరించారు

అధికార కాంగ్రెస్‌లో తెలంగాణ ప్రజాసమితి విలీనమయిన తర్వాత ఈఅంశాన్ని ఎవరు ఎలా పరిశీలించుకొంటారని అడుగగా కొంతకాలం తర్వాత ప్రధానే పరిస్థితిని సమీక్షించవలసి ఉంటుందని ప్రజాసమితి అధ్యక్షులు అన్నారు.

మూడు నాలుగు సంవత్సరాలు ఈ ప్రయోగాన్ని చేసి చూచిన తర్వాత ప్రధాని పరిస్థితిని సమీక్షించవలసి ఉంటుందని ఆయన అన్నారు

సమితి కార్యవర్గం ఆమోదించిన తీర్మానంవల్ల ప్రత్యేక తెలంగాణా కోర్కెను వదలుకున్నట్లేనా? అని ఒకరు అడుగగా ప్రత్యేక తెలంగాణాను అటూ ఏర్పడకపోయినా దానివల్ల లబించేపరిశ్రమలు అందుబాటులోనికి రాగలవని డాక్టర్ చెన్నారెడ్డి అన్నారు

గత పదిహేను సంవత్సరాలు అనుభవంతో ప్రత్యేక తెలంగాణాకు న్యాయం జరగుతుందని మీరు భావించడం లేదా? అని ఒకరు ప్రశ్నించగా గత పదిహేను సంవత్సరాలు అనుభవం దృష్ట్యా ఎక్కువ జాగ్రత్తగా అడుగుతుంగా మెలిగి తగు రాజ్యాంగాన్ని ఏర్పాటు చేసుకోవాలని పనిచేయాలని తెలంగాణ ఉద్యమం మనకు మాత్రమే కాక ఇతరులకు కేంద్రానికి కూడా గుణపాఠంవంటిదని రెండవ పక్షం కూడా సహకారంతో వ్యవహరించడమే ఈ ప్రయోగంవల్ల ప్రయోజనాలు లభించగల పని లేనిపక్షంలో పరిస్థితులు ఎలా మారుతుగుణ 2వ పేజీలో)

ప్రత్యేక రాష్ట్రనినాదంతో బృహత్తర ప్రజా ఉద్యమానికి సారథ్యంవహించి తుదకు అధికార కాంగ్రెస్‌లో పునః పవేశానికి నిర్ణయించిన తెంగాణా ప్రజాసమితి కట్టకడపటి కార్యవర్గ సమావేశ దృశ్యాలు

మరుగునపడిన నినాదం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ సెప్టెంబర్ 17

ఒకనాడు తెలంగాణా మారుమూల ప్రాంతాల నెలం ప్రతిధ్వనించిన "జై తెలంగాణా" నినాదం ఈనాడు వరి వినబడటం లేదు

ఒకనాడు పరస్పరాలివందనకు "జై తెలంగాణా" వాడుకపదం

తెలంగాణా ప్రజాసమితి అధ్యక్షుడు డాక్టర్ ఎమ్ చెన్నారెడ్డి నేడు ఢిల్లీనుండి తిరిగివచ్చి, ప్రజాసమితి కార్యాలయంవద్దకు చేరకోగానే ఒకే ఒక కంఠం ఒక గ్రామీణ వృద్ధుని కంఠం "జై తెలంగాణా" నినాదం పలికింది అక్కడ చేరిన ప్రజానీకాన్ని ఉద్దేశించి డాక్టర్ చెన్నారెడ్డి ప్రసంగించ [illegible] "జై తెలంగాణా" నినాదం చేశారు

పాకిస్తాన్ అణువిద్యుత్ కర్మాగారం ఇద్దరు అధికారుల అదృశ్యం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 17 యు ఎన్ ఐ

కరాచి అణు విద్యుత్ కర్మాగారం సీనియర్ అధికారులు ఇద్దరు వెళ్లిపోయారు అనగా నిర్వేసులచట్టాన్ని అనుసరించి పాకిస్తాన్ పోలీసులు వీరు తప్పించుకొని పోయినవారుగా కేసుపెట్టారు. వీరు తమ ఉద్యోగాలకు రాజీనామాలు అందచేయగా అదిని ప్రభుత్వం ఆమోదించలేదని తెలుస్తున్నది.

తూర్పు బెంగాల్‌కు కొత్తమంది సభ్యులతో మంత్రివర్గం ఏర్పాటు

[illegible], సెప్టెంబర్ 17 (ఎ ఎపిపి)

[illegible]లు బెంగాల్‌కు 10 మంది సభ్యులతో మంత్రివర్గాన్ని ఏర్పాటు చేసినట్టు గవర్నర్ డాక్టర్ ఎ. ఎం మలిక్ విన్నవించారు. ప్రకటించారు

[illegible] తన ప్రతినిధులతో మంత్రివర్గం [illegible] వరకు ఈ తాత్కాలిక మంత్రివర్గం అమలులో ఉంటుందని ప్రకటించారు

[illegible] మంత్రివర్గంలో ఇద్దరు అవామీలీగ్ సభ్యులు ఉన్నారు వీరికి ప్రాంతీయ అధ్యక్షత్వం ఉన్నది. దానిని రద్దుచేసి ముస్లిం లీగ్ కృషక్ శ్రామిక్ పార్టీ ఉమాత్ ఇస్లామి ఇతర రాజకీయ పక్షాలు

[illegible]లకు చెందిన బౌద్ధుడు అవాంగ్ [illegible] మరొకరిని మైనారిటి వర్గాల ప్రతినిధి మంత్రివర్గంలో చేర్చారు. వీరు [illegible] నేడు పదవీ స్వీకారం చేశారు

చైనా బెల్జియం దౌత్యసంబంధాలు

బోన్న్ సెప్టెంబర్ 17 (ఎ.పి)

చైనా, బెల్జియం పరస్పరాలు దౌత్య సంబంధాలను ఏర్పరచుకొనడానికి అంగీకరించాయని బోన్న్ దినపత్రిక షింబున్ లార్జను ప్రచురించింది

పాకిస్తాన్‌లో ఆకారాల బదీలికి జా వ్యవధి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 17 (యు ఎన్ ఐ)

[illegible] అసెంబ్లీకు రాష్ట్ర అసెంబ్లీ [illegible]గపలసిన ఉప ఎన్నికలను జనవరి దాటి వేయడంతోపాటే పాకిస్తాన్ పాలకులను ప్రజా ప్రతినిధులను బదలీ [illegible]కారాలు మరింత సన్నగిలినట్లయ్యి.

ప్రబల రాజకీయశక్తిగా తెలంగాణా ప్రజాసమితి ఉదయాస్తమయాల గాథ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 17

తెలంగాణా ప్రజలకు ఎదురైన అన్యాయాలకు నిరసనగా పెక్కు "బందీ"ల జరిపిన "తెలంగాణా ప్రజాసమితి" స్వతంత్ర వజ్రగడను వదలివేసి అధికార కాంగ్రెస్‌లో విలీనాలకు నిర్ణయించడం ద్వారా ఉద్యమద్వారాలను వేడు "బంద్" చేసింది.

ప్రత్యేక రాష్ట్రనినాదాన్ని విడనాడి బాలగుళోటలంగ్ప్రజలు ఒకేరాష్ట్రంలో ఉండాలని ప్రజాసమితి నిర్ణయానికి వచ్చినది.

1969 ఫిబ్రవరిలో 18 మంది 'అజాదుల' పతకలు అందరూ [40 సంవత్సరాలలో పే నెలకొల్పిన ప్రజాసమితి అన్నివర్గాలవారి శ్రద్ధాసక్తులకు పాత్రమైనది.

ప్రజాసమితి ఆవిర్భవించిన మరుక్షణం నుండి, విస్తృత ప్రజాఉద్యమానికి నాయకత్వం వహించిన ప్రజాసమితి రాష్ట్ర ప్రభుత్వ పునాదులను కదలించివేసింది అధికారయంత్రాంగం ఇట్టి పరిణామాన్ని ఊహించలేకపోయింది

అయితే బృహత్తరంగా సాగిన తెలంగాణా ఉద్యమంలో పాల్గొన్న ప్రజానీకానికి ప్రత్యేకించి యువజనులకు ప్రజాసమితి అంతిర్ధానం కావడం అత్యంత విస్మయదాయకం కాగలదు. విద్యార్థులు ప్రజాసమితి పతాకక్రింద యావత్సరం పాటు తమ విద్యాభ్యాసంగానికి స్వస్తి చెప్పారు

ప్రజాసమితి నాయకులూ అధికార కాంగ్రెస్‌లో లీనమైపోవాలని నిర్ణయించడం ప్రత్యేక రాష్ట్రఉద్యమంలో అగ్రశ్రేణిలో నిలిచిన ప్రజలకు దిగ్భ్రాంతికలిగించకమానదు లోక్‌సభకు మధ్యంతరి ఎన్నికలకు ముందు అధికారపక్షంలో రాజకీయచర్చలపట్ల వ్యక్తమైన విరసభావం నేడంత వదలంగావ్యక్తం కాకపోయినా ప్రజాసమితి కార్యాలయంవద్ద గుమిగూడిన ప్రజలలో తీవ్ర అసంతృప్తి మనోభావాల్లో (మిగతా 2వ పేజీలో)

వచ్చే 22, 24 తేదీల మధ్య కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ సమావేశ అవకాశం

నాలుగుకు నిర్ణయ బాధ్యత పూర్తిగా ప్రధానికే అప్పగించినట్లు చెన్నారెడ్డి ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ సెప్టెంబర్ 17

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీకి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి సానే ఎవరిని నియమించాలనే విషయంలో ప్రధాని ఇందిరాగాంధీ ఇంకా నిర్ణయం తీసుకోలేదు

శ్రీ బ్రహ్మానందరెడ్డి స్థానానికి ఎవరిని నియమించడానికి అవకాశం ఉందనే విషయమై తాను ప్రధానితో చర్చలు జరిపినట్టు ప్రజాసమితి అధ్యక్షుడు డాక్టర్ చెన్నారెడ్డి నేడు ఇక్కడ పత్రికా గోష్ఠిలో ప్రకటించారు ఎవరెవరినిగురించి మాట్లాడినదీ చెప్పడానికి ఆయన నిరాకరించారు సరయిన సమయంలో ప్రధానికే వదలివేసినట్టు ఆయన వివరించారు గత మే నెలలోనే అన్ని వ్యవహారాలను ప్రధాని మంత్రికి వదలివేసానని. ఆమె ఏది నిర్ణయించినా శిరసావహించడానికి మానసికంగా సిద్ధమే ఉన్నానని డాక్టర్ రెడ్డి చెప్పారు

కొత్త నాయకుడు ఎవరన్న విషయం పార్టి సమావేశంలోనే ప్రకటించడం అంతకుముందుకాదనీ ఆయన ఒక సందర్భంలో సమాధానంగా వివరించారు సెప్టెంబరు 22, 24 తేదీలమధ్య లెజిస్లేచర్ (మిగతా 2వ పేజీలో)

ప్రమాణాల మాటేమిటి?

హైదరాబాద్ సెప్టెంబర్ 17

ప్రత్యేక తెలంగాణా సాధించేవరకు విశ్రమించబోమని ఎలా రంగంగా పేలాడి ప్రజాస్వామ్య ప్రమాణం చేసిన ప్రజాసమితి పార్లమెంటు సభ్యులు చేసిన ప్రతిజ్ఞ గతమేమి?

ప్రజాసమితి కార్యాలయం ఆవరణలో ఒక బల్లపట్టీ కూర్చొని వి శాంతి తీసుకుంటున్న ప్రజాసమితి ప్రధాన (మిగతా 2వ పేజీలో)

దేశసమస్యల పరిష్కార కృషిలో వ్యాపారవర్గ సహాయం అవసరం

ప్రభుత్వంతో చర్చలకు పూనుకోవాలని కేంద్రమంత్రి దీక్షిత్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 17 (యుఎన్ఐ) (పి టి ఐ)

అపోహలు ఏమైనా ఉంటే తొలగించుకుని దేశసమస్యల పరిష్కార కృషిలో పరస్పరం సహకరించుకొనడానికి వీలుగా ప్రభుత్వానికి వ్యాపారవర్గానికి మధ్య చర్చలు జరగాలని కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి ఉమాశంకర్ దీక్షిత్ సూచించారు

అఖిలభారత ఉత్పత్తి దారుల సంస్థ కేంద్రకమిటి సమావేశంలో నేడు ఇక్కడ ప్రసంగిస్తూ ఆయన పై విధంగా సూచించారు

ఆ సమావేశాలు రెండు రోజులపాటు జరుగుతాయి

ఈ చర్చలకు వ్యాపారవర్గమే పూనుకోవలసి ఉంటుందని ఆయన అన్నారు

ప్రభుత్వంతో సహకరించడానికి అంతకుముందు శ్రీ మోదీ సంసిద్ధత ప్రకటించడం [illegible] ప్రభుత్వ విధానాలకు పారిశ్రామిక వేత్తలు అంగీకరించివస్తుంటే ఆ సహకారం పొందవలసి శ్రీదీక్షిత్ నొక్కివక్కాణించారు

ఆ పరిస్థితి ఏర్పడి చర్చలు పారంభమైతే పరస్పర ఆరోపణలకు అవకాశం పోయి, సమస్యలపై సరయిన అవగాహనకు రావడానికి మార్గం సుగమమవుతుందని ఆయన చెప్పారు

ప్రభుత్వంతో చర్చలు జరపడానికి ఒక కమిటిని ఏర్పాటు చేయాలని ఉత్పత్తిదారుల సంస్థకు ఆయన సూచన చేశారు

నిరుద్యోగం, మంచినీటికొరత, జనాభా పెరుగుదల సమస్యల పరిష్కార కృషిలో పారిశ్రామిక వేత్తల సహకారం అవసరమని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఉద్యోగావకాశాలు పెంపొందించడానికి కొన్ని కీలకాలను ఎంపిక చేసుకుని వాటిలో చిన్నతరహా రంగంలో అనుబంధ పరిశ్రమలను ఏర్పాటు చేయాలని పెద్దతరహా, మధ్యతరహా పరిశ్రమలవారికి ఆయన విజ్ఞప్తి చేశారు. అయితే లాభనష్టాలు లేని పద్ధతిలో ఆ కొత్త పరిశ్రమలను నిర్వహించవలసి ఉంటుందని కూడా ఆయన స్పష్టంచేశారు

గ్రామీణ ప్రాంతాలలో పారిశ్రామికీకరణంలో వ్యాపారవర్గం తోడ్పడవలసిన ఆయన సూచించారు

ధరలుఇంకా పెరిగే ప్రమాదం

పరిస్థితిని చక్కదిద్దుకొని నత్వర అభివృద్ధి సాధనకు దర్శన గైకొనకపోతే ధరల సమస్య పరిష్కారం తీవ్రరూపం ధరించగలదని అక్షరం భారత ఉత్పత్తిదారుల సంస్థ అధ్యక్షుడు కె. ఎస్. మోదీ హెచ్చరించారు

సంస్థ కేంద్ర కమిటి సమావేశం నేడు ఇక్కడ అధ్యక్షతవహిస్తూ ఆయన పై విధంగా హెచ్చరించారు.

వర్తమాన సంవత్సరంలోని మొదటి నాలుగు నెలల కాలంలోనూ మూడు శాతం మేర ధరలు పెరిగాయి. 1970-71 సంవత్సరంలో స్థిరంగా ఉన్న ఆహార ధాన్యాల ధరలు కూడా పెరుగుతున్నాయి సమృద్ధిగా పండినప్పటికి ఆ ధరలు పెరుగుతున్నాయి. ఈ పెరుగుదలవల్ల అభివృద్ధి సాధనకు పెట్టుబడికి ఆటంకంఏర్పడుతుందని ఆయన అన్నారు.

ఉత్పత్తి తగ్గుస్థాయిలో లేకపోవడమే ధరల పెరుగుదలకు [illegible] కారణమని [illegible] దిట్టదారి, దివ్య విధానమూ, [illegible] పతిరాని, ద్రవ్యం పెరగడంకూడా కారణాలేనని మోదీ అన్నారు.

వి. పి. నాయక్ గది ముందు తిరిగి ధర్నా

నాగపూర్, సెప్టెంబరు 17 (పి టి ఐ)

ఇక్కడ మహారాష్ట్ర శాసనసభ భవనాలో ముఖ్యమంత్రి శ్రీ వి. పి నాయక్ గది ముందు ఇరవైమంది శాసన సభ్యులు నేటి ఉదయం "ధర్నా" జరిపారు.

విధానసభ 11 గంటలకు సమావేశమైనప్పుడు శాసన సభ్యుల బృందం ముఖ్యమంత్రి గది ఎదుట ప్రారంభించిన "ధర్నా"కు సంపూర్ణ మహారాష్ట్ర సమితి అధ్యక్షుడు శ్రీ ఉద్ధవరావు పాటిల్ జాయ నాయకత్వం వహించారు.

ఇటీవల నాగపూర్, పైరాగంలో పోలీసు కాల్పుల సంఘటనలపై న్యాయ విచారణ జరిపించాలని కోరుతూ ప్రతిపక్ష సభ్యులు ముఖ్యమంత్రి గది ఎదుట "ధర్నా" జరపడం వరుసగా నేడు రెండవ రోజు

జనసంఘ్, ప్రతిపక్ష కాంగ్రెస్, పోలీసుపార్టీ, మితవాద కమ్యూనిస్టు పార్టీ, పీజంట్స్ వర్కర్స్ పార్టీ ప్రతినిధులు "ధర్నా" కార్యక్రమంలో పాల్గొన్నారు.

'వాస్తవాన్ని విస్మరిస్తే అలీన విధానానికే అసలు అర్థంలేదు'

బంగ్లాదేశ్ సమస్యపై భారత విదేశాంగశాఖ కార్యదర్శి కౌల్ హెచ్చరిక

ఐక్యరాజ్యసమితి, సెప్టెంబర్ 17 (పి టి ఐ)

బంగ్లాదేశ్‌లో నెలకొనివున్న విషాదకర పరిణామాలవల్ల ప్రయోజనకరమైన శాంతి నెలకొనేందుకు ఐక్యరాజ్యసమితిలోని అలీనరాజ్యాల మంత్రుల స్థాయి సమావేశంలో అసలు పాల్గొనలేదా అనే విషయాన్ని పరిశీలించుకోవలసి వస్తుందని భారత విదేశాంగశాఖ కార్యదర్శి టి ఎన్ కౌల్ స్పష్టం చేసారు

ఐక్యరాజ్యసమితిలోని అలీనరాజ్యాల ప్రతినిధుల సమావేశంలో గత రాత్రి ప్రసంగిస్తూ ఆయన పైవిధంగా స్పష్టం చేసారు.

వాస్తవిక పరిస్థితిని విస్మరించి బంగ్లాదేశ్ సమస్యకు రాజకీయ పరిష్కారమార్గాన్ని సూచించే ధైర్యంకూడా కొరవడితే యావత్ ప్రపంచంలోని ప్రజలు గురికావలసి వస్తుంది అసలు ఆశించినదానికే అర్థంలేకుండా పోతుందని ఉద్దేశంతో ప్రసంగిస్తూ ఆయన అన్నారు

అలీనరాజ్యాల ప్రతినిధుల సమావేశం రెండవసారి నిన్న సాయంత్రం జరిగినప్పుడు బంగ్లాదేశ్ సమస్యపై భారత ప్రభుత్వ అభిప్రాయాలను వివరించడానికి ఆయన తొలుత చేసుకున్నారు

బంగ్లాదేశ్ సమస్యకు రాజకీయ పరిష్కారమార్గ ప్రస్తావనను సంయుక్తరాష్ట్రసమితి తొలగించాలని అంతకుముందు (మిగతా 2వ పేజీలో)

మృత వీరుల త్యాగ ఫలమే ఈ పరిష్కారం

హైదరాబాద్ సెప్టెంబర్ 17

"తెలంగాణా సమస్యకు ఆమోదయోగ్యమైన పరిష్కారం కనుగొనడంలో తోడ్పడినందుకు" సమాజంలోని అన్నివర్గాల ప్రజలు పెద్దఎత్తున వద్దకు ఇచ్చినందుకు" కృతజ్ఞతను వ్యక్తంచేసి ప్రజాసమితి కార్యవర్గం తన ఆఖరు సమావేశంలో నేడొక తీర్మానాన్ని ఆమోదించింది

ఆలంగాణా మృతవీరులకు తోహర్ధరిసూ కూడా ఒకతీర్మానాన్ని ఆమోదించారు

"ఈ పాంతం సాంఘిక ఆర్థిక రాజకీయ అభివృద్ధి సాధనకు ఆచరణయోగ్యమైన పరిష్కారానికి యోగ్యమైన పరిష్కారాన్ని రూపొందించడంలో" మృత వీరులత్యాగం సాఫల్యం పొందినదని" తీర్మానంలో ప్రకటించారు

రిచూర్ సమీపాన మాజీ కాంగ్రెస్ నాయకునికాల్పివేత

రిచూర్, సెప్టెంబర్ 17 (యు ఎన్ ఐ)

ఇటీవల మార్క్సిస్టు పార్టీకి సన్నిహితుడైన మాజీ కాంగ్రెస్ నాయకుడు పి కె అబ్దుల్ ఖాదర్‌ను రాయనూర్ సమీపాన కలం ఎరియాడ్‌వద్ద నేడు ఎవరో కాల్పివేసారు.

ఖాదర్‌తోపాటు మమ్మా అనే ఆయన నన్నిహితుడు కూడా తుపాకి కాల్పులకు గురియైనారు ఆయనను రిచూర్ ఆసుపత్రిలో చేర్చారు ఆయన పరిస్థితి ప్రమాదకరంగా ఉన్నట్టు తెలుస్తున్నది.

మార్క్సిస్ట్ పార్టీకి అనుబంధమైన విద్యార్థి ఫెడరేషన్ సమ్మెకు విజ్ఞప్తి చేయగా విద్యార్థి వర్గాలమధ్య ఘర్షణ జరిగినట్లు తెలియగానే వారుతమయాలా ఎరియాడ్ వెళ్ళారు. వారు పాఠశాలవద్దకు చేరగానే ఎవరో కాల్పులు జరిపారు

ఖాదర్‌తోగడ అసెంబ్లీ సభ్యుడుగాను రిచూర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడుగాను కూడా పనిచేసారు.

పంచాంగం

శనివారం, సెప్టెంబరు 18

శ్రీ నిజ్జీ చాంద్రమాన, విరోధికృత్ నామ సంవత్సర భాద్రపద కృష్ణ చతుర్దశి పాయం 3 గం 5-15 నిం వరకు తదుపరి అమావాస్య పుష్యమి తెల్లవారు జామున 4-28 నిం నుండి గం. 4-18 నిం వరకు

దినమంతా సర్వసాధారణముగా అశుభము

తదయము: ఏయాజములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ, స్వీకృతులేవనీకు వ్యాపారంగ సంబంధ విషయములకూ, గృహ నిర్మాణ విషయములకూ, వ్యాపార సంబంధ విషయములకూ శుభము కాదు.

పథ్యాహ్ని: ఏయాజ సంబంధ విషయములు వ్యాపారిక ఉద్యోగము కు గృహములు భూములు కొనుగోలు చేయుటకూ, ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ, స్వీకృతులేవనీకూ బహిరంగ సభలకు శుభము.

రాత్రి: రంగం:- వెండి బంగారములు పాకలు, పెద్ద బుద్ధాలధిముగా తుంటకు, మూలెలు, మూలె గింజలు, ధరి తగును. ప్రతి జనవారి ధరి కొచ్చును

ఆంధ్రభూమి

శనివారం, 18 సెప్టెంబరు 1971

నిరీక్షణ ప్రమాదకరం: సాహసించక తప్పదు

అస్సామ్‌లో పాకిస్తాన్ విద్రోహులు యథేచ్ఛగా కాల్పులు జరిపినా విదేశీగా సంచరిస్తున్నారని భావించబడింది.- కిలోమీటర్ల సమీపాన కైలు మార్గాన్ని మొన్న పౌక్ దుండగులు పేల్చివేశారు:- ధర్మ నగర్ వెళుతున్న ప్యాసింజర్ రైలును పట్టాలు తప్పించింది:- ఒక ప్రయాణికుడు మరణించాడు:- ఎనిమిదుగురు గాయపడ్డారు.

ఆ ప్రాంతంలో ఇంతవరకూ నాలుగైదు విద్రోహ సంఘటనలు జరిగాయి:- సరిహద్దు అవతల నుండి పాక్ సైనికుల కాల్పులు:- యివతల దుండగీడుల విద్రోహకార్యాలు:- అక్కడనివసించే ప్రజల మధ్య విద్రోహులు "తిలతండుల న్యాయం"గా కలిసిపోతున్నారు:- పత్రికల ద్వారా అందిన సమాచారం కంటె, అందని వృత్తాంతాల సంఖ్య ఎక్కువని పరిశీలకులంటున్నారు.

మన కర్తవ్యమేమిటి:— బాంగ్లాదేశ్ శాంతిశీలుల సంఖ్య ఒక కోటి దాటింది:- అందులో విద్రోహులెందరున్నారో కనిపెట్ట డానికి కేంద్ర ప్రభుత్వమూ, ఆవయోధులలోని రాష్ట్రప్రభుత్వాలూ, తికమక పడుతున్నాయి:- శాంతిశీలుల శిబిరాలను సందర్శించే మిషతో విదేశాల గూఢచారులు వచ్చి పడుతున్నారు.

శాంతిశీలకులను పోషించడానికి కేంద్ర ప్రభుత్వం నెలకు కోట్లన్నర రూపాయిలు ఖర్చుపెడుతున్నది:- అటు బాంగ్లాదేశ్ ప్రభుత్వమేమో యిటు మన దేశం దివాలా తీస్తున్నది:- ఇలా ఎంత కాలమనే:— విదేశాల వారందరూ మన ఔదార్యాన్నీ, మానవత్వాన్నీ కొనియాడతూ యోగ్యతా పత్రాలందిస్తున్నారు:- కాని, సహాయం సంగతేమిటి:— ఇంతవరకూ ప్రపంచ రాష్ట్రాల వారందరూ వెచ్చించిన అన్ని రకాల సహాయాలూ కలిపినా, మొత్తం వ్యయంలో ఐదుశాతం కూడా మించలేదు:- ఆర్భాటం ఎక్కువ:- ప్రచారం అద్భుతం:- ఆచరణ మాత్రం లాంఛన ప్రాయం.

కలకత్తాలో ఒక ప్రత్యేక కార్యాలయం ఉంది:- కేంద్ర ప్రభుత్వ పునరావాస మంత్రిత్వ శాఖవారు దాన్ని నెలకొల్పారు:- కేవలం బాంగ్లాదేశ్ శాంతిశీలుల వసతి, శిబిరాలు. తీవ్రతర రోగులకు చికిత్సలు:— బహ్యాది వ్యవహారాల నిర్వహణ కోసం ఏర్పరచిన కార్యాలయమది:- బోలెడుమంది అధికారులూ, సిబ్బందీ అహోరాత్రాలు పనిచేస్తున్నారు.

నాలుగైదు రోజుల క్రితం అకార్యాలయానికి వెళ్ళిన ప్రఖ్యాత విలేకరితో, అక్కడ పనిచేస్తున్న ఒక యువతరం అధికారి యిలా అన్నాడు:- "ఇంక మన తరంకాదు:- బాంగ్లాదేశ్‌తోపాటు మనం కుంగిపోతున్నాము:- త్వరలోనే ఒక దారి కనపడాలి:- ప్రభుత్వం పాలసీ ఏమిటోగాని, ఇక్కడమేము మూర్ఛపోతున్నాము:- ఇంక మా శక్యం కాదు—"

అతడు పనిచేస్తున్నది పునరావాస కేంద్రం:- యువకుడు కనుక దుర్భరశ్రమను ఎలాగో భరిస్తున్నాడట:- నడిమి వయస్సు అధికారులూ, సిబ్బందీ, నిరాశతో, నిర్లిప్తభావంతో యంత్రాలవలె పనిచేస్తున్నారట:- మరణాన్ని అహ్వానిస్తున్న మనుషులవలె కనిపించారట:- దేనివట్లా ఆసక్తిలేదు, ఉత్సాహం లేదు:- బాగా శవితవ్యమేమిటి? మనప్రభుత్వం పాలసీ ఏమిటి:- తెలుసుకోవాలనే కోర్కె హరించిందట.

బాంగ్లాదేశ్‌లో వచ్చేనెల తరువుకాటకాలు భయానక స్థాయిని అందుకుంటాయి:- అపుడు ప్రతిదినమూ లక్షల సంఖ్యలో శాంతిశీలులు వస్తారని అంచనా:- రావడం అనివార్యం:- తిండి లేదు: బోటులేదు, తలుచుకుంటేనే భయంకరంగా ఉందని అధికారి అన్నాడు:- విదేశాల వారి సహాయం ప్రస్తావన యథాలాపంగా వచ్చినా అతడికి రుచించలేదు.

అధికారి చాలా ఉదాహరణలిచ్చాడు:- త్రిపురాలో తండోప తండాలుగా వచ్చిపడిన శాంతిశీలులకు అక్కడ చాలినన్ని ఆహార పదార్థాలులేవు:- వరదల మూలంగా రోడ్ల రహదారులు చెడి పోయాయి:- విమానాలొక్కటే శరణ్యం:- రష్యా విమానాలు సహాయానికి వచ్చినట్లే వచ్చి, మాయమైనాయట:- మొదట హామీ యిచ్చి, చివరి నిముషంలో రద్దుచేశారట:- కారణం చెప్పలేదు

చాలా నాజూకు పాలపొడి [పసిపిల్లలకు] డబ్బాలను కొన్ని విదేశాలవారు పంపించారట:- అలాంటి నున్నితమైన ఖరీదు పొడి అక్కరలేదనీ, నిరుపయోగమనీ, ధనాన్ని అలావృథాచేసే బదులు మన దేశంలోనే సాదారకం పాలపొడి కొని నరపరాచేస్తే ఎక్కువ మందిని పోషించవచ్చునని ఎంతగా నచ్చచెప్పినా సదరు దాత్రుత్తులు నిరాకరించారట:- 10 లక్షల 52 వేల చిన్న పిల్లలకు పాలపొడి కావాలట:- విదేశాల నుండి వచ్చిన పాలపొడి నూరో వంతు పిలలకు కూడా చాలదట

ఇంకొక మహాదృశ్యాన్ని అధికారి వివరించాడు:- శాంతిశీలు లందరూ చేతులతో తిండి తినడం చూసిన ఒక విదేశ ప్రతినిధి బృందం వారు చెంచాలు, "ఫోర్కులూ" విమానాలమీద తెప్పించ డానికి ఏర్పాట్లు చేశారట

విదేశీయులలో చాలా మందికి సమస్యలు బోధపడవు:- ఎంత వివరించి చెప్పినా వినిపించుకోరు:- ఎందుకూ కొరగాని వస్తువులు నరపరా అవుతున్నాయి:- శాంతిశీలుల ప్రాణ రక్షణకు కావలసిన సామగ్రికి విపరీతమైన కొరత ఏర్పడింది.

మన దేశంలోని ఉన్నత వర్గాల మహిళామణుల సమాజాల ఆర్భాటము, నలుగురిలోనుండీ అక్కడకు వయసెంచి శిబిరాలను స్వయంగా తిలకించాలని నట్టువేటి పాలక వర్గ సత్యుల గొడవా, పెద్ద బెదరగా పరిణమించాయన్నాడు అధికారి ఒకవంద "అన్ని కంబళ్ళ"ను స్వయంగా వంచిపెట్టడానికి సోసైటీమహిళల బృందం వస్తుందట:— ఆ స్వాగతాలు, పూలదండలు, ఫోటోగ్రాఫులు, ఉపన్యాసాలు:- ప్రముఖులనబడేవారి ప్రవర్తనమూ డిటో:- వాళ్ళ ప్రచార వ్యామోహం శిబిరాల సబ్బందికి "న్యూసెన్స్"గా పరిణమించిందట.

విదేశాల నుండి సహాయం కంటె పరిశీలకుల, పత్రికా విలేకరుల, పేరుతో గూఢచారులు బహుళంగా వస్తున్నారట.

అదీ పరిస్థితి:- శాంతిశీలుల సమస్య ఎలా పరిష్కార మవుతుంది?

సోవియట్ రష్యా ప్రెసిడెంట్ నిన్నమొన్న ఒక ప్రకటనచేసు: బాంగ్లాదేశ్ సమస్యకు శాంతియుత రాజకీయపరిష్కారం సత్వరం అవసరమని పాకిస్తాన్‌కు హితవు చెప్పారు:- అక్కడ ప్రజల సామూహిక వాణిని మన్నించాలన్నారు:- అదే ప్రకటనలో మనకు పరోక్షంగా సలహాయిస్తూ, నిగ్రహం వహించాన్నారు

ఎంత కాలం నిగ్రహం వహించాలి:— మన జాతీయ ఆర్థిక వ్యవస్థ సంపూర్ణంగా శిథిలమైనా చేతులుముడుచుకుని కూర్చోవాలా:- యాహ్యానియంత విచ్చలవిడిగా రాక్షసతాండవ కొనసాగిస్తున్నాడు:- ఇక్కడికి విద్రోహులను పంపిస్తూ, బాంగ్లాదేశ్‌ను స్మశానవాటికగా మార్చివేస్తున్నాడు.

కోట్లాది శాంతిశీలులను యిక్కడికి తరలిస్తున్నాడు

మన దేశంగతి ఏంగానూ:— ఈశాన్య భూభాగాన్నంతటినీ బాంగ్లా శాంతిశీలులకూ, పాకిస్తాన్ విద్రోహులకూ అప్పగించాలా?

ఓర్మి వహించడం పాలసీకాదు:- రోజుకు కోటిన్నర రూపాయిలు శాంతిశీలుల మీద వెచ్చించడం పాలసీ కాదు:- భవితవ్యంలో ఎన్నడో ముక్తి వాహిని గెలుస్తుందనీ, స్వతంత్ర బాంగ్లాదేశ్ అవతరిస్తుందనీ, కలలుకంటూ నిరీక్షించడం పాలసీ కాదు.

దేశంలో ఓర్మి నశిస్తున్నది:- ఇంతవరకూ ఇక్కడకు వచ్చిన బాంగ్లాదేశ్ శాంతిశీలుల సంఖ్య పాలసీనా అరవై శాంతిశీలులకంటె పదిరెట్లు ఎక్కువ:- యూరప్‌లోని బెల్జియమ్‌వంటి దేశాల మొత్తం జనాభాతో సమానం:- పశ్చిమ రాజ్యాలకు యిలాంటి గణాంక వివరాలను గట్టిగా బోధించాలి

మనకు రెండే రెండు మార్గాలున్నాయి:- (1) ముక్తి వాహిని ఏనాటికైనా జయిస్తుందని వగటి కలలు కంటూ కూర్చోవడం:- (2) ఇంక తరించలేమని రష్యాకు నచ్చచెప్పి ఆయుధబలంతో బాంగ్లాదేశాన్ని ఆక్రమించి శాంతిశీలులను తిరిగి అక్కడకు తర లించడం:- మూడోమార్గం లేదు,

యాహ్యానియంతకు హితవచనాలు తలకెక్కవు:- బందూకుల భాష ఒక్కటే బోధపడుతుంది:- రంగంలోకి దిగితేగాని పశ్చిమ రాజ్యాలవారికి జ్ఞానోదయం కలగదు:

శ్రీమతి గాంధీగారు త్వరలో రష్యా వెళుతున్నారు:- యాహ్యా నియంతను నిరోధించేవారు ఎవరూ లేరుగనుక. మనమే రంగం లోకి దిగి బాంగ్లాదేశ్‌ను యాహ్యా పిడికిలినుండి విడిపించకతప్పని పరిస్థితి వచ్చిందని ఇచ్చితంగా చెప్పాలి. మన స్వప్రయోజనాలను రక్షించుకోవడానికి ఇంకొకరి అనుమతి దేనికి?

కామారెడ్డిలో బాలల శరణాలయానికి త్వరలో మంచి భవనం

సికాంబాద్ జిల్లా పరిషత్ అధ్యక్షుని వాగ్దానం

(ఆంధ్రభూమి విలేఖరి)

సికాంబాద్ సెప్టెంబర్ 17

కామారెడ్డిలోని బాలల శరణాలయానికి పేదాడలోగల అద్దె భవనాన్ని సమకూరిస్తానని జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ కె ఆర్ రాజారెడ్డిగారు హామీ ఇచ్చారు

శరణాలయంలోని బాలల సదుపాయాలను పరిశీలించిన తరువాత 'బాలజ్యోతి' బాలల సంఘం వారికి సమావేశమై బాలల సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు

ఈ సందర్భంగా జరిగిన సభలో సమితి కార్యదర్శి శ్రీమతి రాజ్యం సిన్హా ప్రసంగిస్తూ, విస్తరించిన గృహం పిల్లలకు లేదని గాలి వెలుతురు తగినంతగా లేకపోతే పిల్లల వృద్ధి దెబ్బతింటుందని, వసతిలేని అరవై మంది పిల్లలకు ఇప్పటికీ ఇబ్బంది అనాలే సంపోదని అన్నారు.

ఈ బాలల శరణాలయం అభివృద్ధి సార్థకమైనందుకు సహాయం చేస్తానని జిల్లా కలెక్టర్ శ్రీ నుకోయా బాగ్దాదీ చేశారు

అభివృద్ధి రెడ్డిలో రచయిత శ్రీ రావూరి భరద్వాజ కామారెడ్డి సంస్థాయితి సమితి అధ్యక్షుడు శ్రీ కె రంగారెడ్డి, రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ శ్రీ ఎ. కృష్ణమూర్తి శ్రీమతి కృష్ణకుమారి, శ్రీమతి లక్ష్మీకాంత్ ప్రభృతులు ప్రసంగించారు

శునకానికి శ్రాద్ధం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

ముదాసు సెప్టెంబర్ 17 (పి టి ఐ)

ముదాసు వ్యాపారి ఒకరు తమ పెంపుడు కుక్కకు తమిళ సంప్రదాయం ప్రకారం శ్రాద్ధం జరిపి అక్కడి మాల కొడుకు కంటె కూడా ఎక్కువ అని అయన అన్నాడు ఆ వ్యాపారికి సంతానం లేదు 12 పిల్లగా ఈ కుక్కను పెంచుతున్నాడు

బంగ్లాదేశ్‌పై నేడే అంతర్జాతీయ సదస్సు ప్రారంభం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 17 (యు ఎన్ ఐ)

బంగ్లాదేశ్ సమస్యపై రేపటి నుండి మాడ్రిడ్‌లో పాటు ఇక్కడ జరగనున్న అంతర్జాతీయ మహాసభకు మనదేశంలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులు, న్యాయవేత్తల వేదాంతులేకాక మరి కొందరు లోకచెందిన ప్రముఖులూ హాజరు కానున్నారు.

విశాలాంధ్ర కమ్యూనిస్టుపార్టీ నాయకుడు హిరేన్ ముఖర్జీ మార్క్సిస్టుపార్టీ నాయకులు శ్రీ యతులు వి రాఘవులూ, జనసంఘ్ నాయకుడు శ్రీ అటల్ బిహారీ వాజపేయి అధికార కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ దేవరాజ్ అర్స్ కూడా హాజరు కానున్నట్లు సమాచారాలు తెలిపారు

అధికార కాంగ్రెస్, ఉభయ కమ్యూనిస్టుపార్టీలూ ఆ సమావేశంలో పాల్గొనవని ఇంతకు ముందు తెలిసినదే అయితే వారు సమావేశమై కొత్త హామీలేవీ ఆ సభలో పాల్గొంటున్నట్లు ఆ పార్టీల ప్రతినిధులు తెలిపారు

శ్రీయుతులు అటల్ బిహారీ వాజపేయి (జనసంఘ్), కర్పూరి ఠాకూర్ (సోషలిస్టు) ఎస్. జి రంగా (స్వ). పి కె కృష్ణ మీనన్, ఎమ్ సి జాగ్లా, ఆచార్య కృపలానీ, ప్రభృతులు కూడా ఆ సభలో పాల్గొననున్నారు

శ్రీలంక అధ్యక్షుడు శ్రీలంక ఇండో నీషియా తైలాండ్ మలేషియా నేపాల్ ఈజిప్ట్ అల్జీరియా కు చెందిన ప్రముఖులు ఆ సభలో పాల్గొననున్నారు

యాదవ విద్యార్థుల సమైక్యతా సభలు

హైదరాబాద్ సెప్టెంబర్ 17

జంటనగరాలకు చెందిన యాదవ యువజన సంఘం, యాదవ సంఘం విద్యార్థులు నగర లోని వివిధ కాలేజీలలో ఒకొక్కరోజు "యాదవుల సమైక్యత" అను అంశంపై సమావేశాలు జరుపుచున్నారు

19వతేదీ సెప్టెంబర్ 1971 అదివారం నాడు ఉప్పుగూడా, భావనీనాదేవలేబేగ్ నందు యాదవ శ్రీరామ భక్త సమాజము నందు ఈ సమావేశము జరుగుతుంది.

ఎ.జి. ఆఫీసురోడ్డుపై రాకపోకలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 17

ఎ జి ఆఫీస్ జంక్షన్ నుండి బ్యారాక్‌హోటల్ సికింద్రాబాద్ వెళ్ళు మోటార్ కారువెళ్ళుబంధు వెళ్ళడమువలన ఆరీ టి సి బస్సులు కరీంనగర్ లారీలువెళ్లకూడదనే నిషేధంలో మార్పులేదని నగరపోలీసు కమిషనర్ కార్యాలయం నుండి విడుదలైన ప్రకటన తెలుపుతున్నది.

వచ్చేనెల మొదటి వారంలో రాష్ట్రస్థాయి కుల సర్టిఫికేట్ల సదస్సు

హైదరాబాద్, సెప్టెంబరు 17

రాష్ట్రస్థాయి కులధృవీకరణ సదస్సు వచ్చేనెల 2 వ తేదీలో ఇక్కడ జరగనున్నదని సమాచారం. ఆహ్వాన సంఘం అధ్యక్షుడు శ్రీ బి నరసింగరావు ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రం నలుమూలలనుండి దాదాపు మూడువందల మంది ప్రతినిధులు సదస్సులో పాల్గొంటారని అంచనా. ఇంత పెద్దఎత్తున సదస్సు నిర్వహించడం, దాదాపు ఇరవయ్యేళ్ళ తరువాత అవసరమైనదని ఆయన పేర్కొన్నారు. 12-1-1971 నాడు జరిగిన సదస్సు అహ్వాన సంఘం

భారీ పరిశ్రమలలో ధరలు, వేతనాలపై అదుపునకు గట్టి చర్యలు

ద్వితీయ దశ ఆర్థిక కార్యక్రమం త్వరలో పకటించనున్నట్లు గిరిన్ వెల్లడి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 17 (యు.ఐ)

భారీ పరిశ్రమలలో ధరలు, వేతనాలపై అదుపు విధించడానికి దీని అమలుకుగల చర్యలు గట్టివిగా తీసుకోవడానికి ప్రణాళిక సంఘం నిర్ణయించినట్లు ఆర్థిక శాఖ సహాయ మంత్రి శ్రీ వి. వి. గిరి వెల్లడించారు. ఆర్థిక సంవత్సరం మధ్యలో ప్రవేశపెట్టిన ద్వితీయ దశ ఆర్థిక కార్యక్రమం త్వరలో పకటించనున్నట్లు గిరిన్ వెల్లడి

పరకు సెనేట్ ఆమోదించకపోవడం గూర్చి వివరిస్తూ యీ బిల్లును సెనేట్ నిరాకరిస్తే ఇందిరా గాంధీకి అమెరికా నుండి ఎదురయ్యే ఇబ్బందులకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని గిరిన్ అన్నారు.

పోలెండ్ నాయకులతో భారత పార్లమెంటరీ ప్రతినిధివర్గపు చర్చలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 17

రాజ్యసభ ఉపాధ్యక్షులు శ్రీ వి. డి. తాపర్‌గాడే నాయకత్వాన భారతీయ పార్లమెంటరీ ప్రతినిధివర్గం ఈ నెల 12వ తేదీన పోలెండు రాజధాని వార్సా చేరుకొంది. పోలెండు సెజ్మ్ (పార్లమెంటు) స్పీకర్ శ్రీ మతి హెలీనా సనక్ ఆహ్వానం పోలెండులో భారత రాయబారి శ్రీ నరేంద్ర సింగ్ ఇతర అధికారులు భారతీయ ప్రతినిధి వర్గానికి స్వాగతం చెప్పారు.

ఈ ప్రతినిధివర్గంలో సర్వశ్రీ వి. శంకరానంద్, ఆర్. డి. భండారీ, ఎన్. ఎస్. పాండ్యా, వి. పి. త్రిపాఠీ, అరవిందో రంజన్ సేనా, లోక్‌సభ సంయుక్త కార్యదర్శి శ్రీ పి. కె. సత్పతి లు సభ్యులు. ఈ నెల 13వ తేదీన వీరందరూ పోలెండు. సెజ్మ్ మార్షల్ శ్రీ దత్తాగలత్‌ను కలుసుకొన్నారు.

ఈ నెల 14వ తేదీన ఈ ప్రతినిధివర్గం సభ్యులు పోలెండు విదేశాంగ మంత్రిని కలుసుకొని ఆయనతో ఒక గంటసేపు చర్చలు జరిపారు. పాకిస్తాన్ పాలకులు తూర్పు బెంగాల్‌లో సృష్టించిన పరిస్థితి మూలంగా భారత దేశం ఎదుర్కొంటున్న సమస్యలను తమ దేశం ఎల్లప్పుడూ అర్థం చేసుకోగలదని ఆయన భారతీయ ప్రతినిధి వర్గానికి హామీ ఇచ్చారు.

పోలెండు ఉపప్రధాన మంత్రి శ్రీ ఇ. గిర్‌ను కూడా భారతీయ ప్రతినిధి వరం సభ్యులు కలుసుకొని ఆయనతో స్నేహపూరిత వాతావరణంలో చర్చలు జరిపారు.

బ్రదుకాసాంగ్ పాఠశాల తెలుగు సంఘానికి ప్రారంభోత్సవం

హైదరాబాద్, సెప్టెంబర్ 17

సాగర్ బ్రదుకా సాయి పాఠశాలలోని తెలుగు హిందీ సంఘాలకు ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖ అధిపతి డాక్టర్ దివాకర్ల వెంకటావధాని ఇటీవల ప్రారంభోత్సవం చేసారు. హిందీ శాఖ అధిపతి డాక్టర్ రామ్‌సరంజన్ పాండే అధ్యక్షత వహించారు.

కళాశాల ఇన్‌చార్జ్ పిన్నిపాటి శ్రీ వి. ఎస్. విజయకుమార్ అధ్యక్ష స్వాగతం చెప్పారు. తెలుగు సంఘ సభ్యులు శ్రీ పి. వి. చలపతిరావు, హిందీ సంఘ సభ్యులు శ్రీ రామలాల్ మోదాని అతిథులను సభికులకు పరిచయం చేసారు.

తెలుగు సంఘాధ్యక్షుడు శ్రీ లక్ష్మణాచారి, హిందీ సంఘాధ్యక్షుడు శ్రీ కిరి కుమారీపాల్ ముఖ్య అతిథులకు పూల మాలలు వేసారు.

ఉభయ సంఘాల కార్యదర్శులు శ్రీయుతులు వాగేంద్రరాజు, బి. జనార్దనరావు ముఖ్య అతిథులకు శాలువలు కప్పి సత్కరించారు.

ఆ తర్వాత సాంస్కృతిక ప్రదర్శన జరిగింది.

ఇప్పటికి 81 లక్షల మంది బంగ్లాదేశ్ శరణార్థులరాక

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 17

పాకిస్తాన్ సైనిక పాలకులు తూర్పు బెంగాల్ నుంచి భారతదేశానికి 81 లక్షల మందికి మించి పురుషులను, స్త్రీలను, పిల్లలను తరిమివేశారు. అంటే తూర్పు బెంగాల్ మొత్తం జనాభాలో 11 శాతం ప్రజలను భారతదేశానికి తరిమివేయడం జరిగింది.

శరణార్థులు భారతదేశానికి వరదలా వచ్చడం అయిదు నెలల క్రితం మొదలయింది. ప్రతి దినం సుమారు 40 వేల మంది నిర్వాసితులు భారతదేశంలోనికి ప్రవేశిస్తున్నారు. వారంతా ఎంతో దూరం నుంచి అత్యంత శ్రమకోర్చి ఎన్నో రోజులు నడచివచ్చారు.

తూర్పు బెంగాల్‌లో సైనికులు జరుపుతున్న అమానవీయ చర్యల ఫలితంగా ప్రజల నిర్వాసితులయ్యారు. తూర్పు బెంగాల్ ప్రజల కోర్కెలనూ, ఆకాంక్షలనూ అణచివేయడంకోసం, రక్షణలేని ప్రజలపై పాకిస్తాన్ సైనికమూకలు దాడి జరిపాయి. తత్ఫలితంగా మానవచరిత్రలో ముప్పైన్నదూ కనీ వినీ ఎరుగనంతగా ప్రజలు అసంఖ్యాకంగా తూర్పుబెంగాల్ నుంచి భారతదేశం తరలిరావటం మొదలయింది. ఈ ఉపద్రవ దుర్దశ్య ప్రజలకు ఆదుకునే బృహత్తర సమస్యను భారత ప్రభుత్వం ఎదుర్కొంటోంది. నిర్వాసితుల వసతి, ఆహారం, రవాణా, వైద్య సదుపాయాలు, తదితర అవసరాలకు కోట్లాది రూపాయలు ఖర్చవుతున్నాయి.

పశ్చిమ బెంగాల్, అస్సామ్, త్రిపుర, మేఘాలయాలలో ఎన్నో శిబిరాలలో ఈ శరణార్థులకు వసతి సౌకర్యాలు చేశారు. కొందరిని మధ్యప్రదేశ్‌లోని సాగర్, బీహార్‌లోని గయ, ఉత్తర ప్రదేశ్‌లోని అలహాబాద్‌లకు తీసుకొని వెళ్ళడం జరిగింది.

ఒరిస్సా, చండీగఢ్ వరదబాధితులకు ప్రధాని సహాయం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 17

ప్రధాని జాతీయ సహాయనిధి నుంచి ఒరిస్సాలో వరద బాధిత ప్రాంతాలలో సహాయక చర్యలకు మీ తలా ఒక్కో వెల రూపాయలు కేంద్రపాలిత ప్రాంతమైన చండీగఢ్‌లో వరదల మూలంగా నష్టం కలిగిన ప్రాంతంలో సహాయక చర్యలు నిర్వహించేందుకు మరో 15 వేల రూపాయల మొత్తాలు మంజూరు చేశారు. మద్రాసులోని చముర్తుంది కర్మాగారాల నుంచి ప్రధాని జాతీయ సహాయక నిధికి 25 వేల రూపాయల విరాళం అందింది.

రాష్ట్ర సంగీత నాటక అకాడమీ సంగీతపు పోటీలు

హైదరాబాద్, సెప్టెంబర్ 17

రాష్ట్ర సంగీత నాటక అకాడమీ వారు నవంబర్ 9వ తేదీ నుండి 14వ తేదీవరకు ఆరు రోజుల పాటు వార్షిక సంగీతోత్సవాలు జరుపుతారు. హైదరాబాద్‌లోని శ్రీ త్యాగరాయ గాన సభ ఈ ఉత్సవాలను నిర్వహిస్తుంది.

ఉత్సవ సందర్భంలో అక్టోబర్ 10వ తేదీన హిందూస్తానీ వాద్య సంగీతం సితార్ లోను, కర్ణాటక గాత్ర సంగీతంలోను అకాడమీ పోటీలను నిర్వహిస్తుంది. ఈ పోటీలు ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ హాలు కళాభవన్, హైదరాబాద్‌లో జరుగుతాయి. 16 నుండి 25 సంవత్సరాల మధ్య వయస్సుగల పాల్గొనే వారు మాత్రమే పోటీలలో పాల్గొనాలి.

పోటీలలో పాల్గొనదలచినవారు తమ దరఖాస్తులను "కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ, కళాభవన్, నెహ్రూ రోడ్, హైదరాబాద్-4" అనే చిరునామాకు తెలియజేయగలరని ఈ వార్త తెలిపింది. ఈ దరఖాస్తులు నవంబర్ 5వ తేదీలోగా పంపుకోవాలని కార్యదర్శి శ్రీ ఎమ్. ఎస్. సత్యనారాయణ ప్రకటించారు.

ఐరోపా ఆర్థిక కూటమి భారతదేశం మధ్య త్వరలో ఒడంబడిక

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 16 (యు.ఎన్.ఐ)

ఐరోపా ఆర్థిక కూటమి భారత దేశాల మధ్య వాణిజ్య సహకార ఒడంబడిక కుదుర్చుకోవాలన్న ప్రతిపాదనపై సత్వర నిర్ణయం గైకొనడానికి ఉభయ పక్షాలు ఒక ఉప్పద సంఘాన్ని ఏర్పాటు చేస్తున్నారు.

బ్రసెల్స్‌లో పర్యటిస్తున్న భారతవిదేశ వాణిజ్య మంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రాకు ఐరోపా ఆర్థిక కూటమి వాణిజ్య సంబంధాల మంత్రి డెరన్‌డార్ఫ్‌కు మధ్య జరిగిన చర్చలలో ఉప్పద సంఘం ఏర్పాటుకు అంగీకారం కుదిరింది.

ఎయిర్ లైన్స్ పరిపాలన వ్యవస్థ వికేంద్రీకరణ

ఎన్. వి. సేన్ సంఘం సిఫార్సు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 17

ఇండియన్ ఎయిర్ లైన్స్ వ్యవహారాలను సమగ్రంగా పరిశీలించి సిఫార్సులు చేయడానికి 1971 ఏప్రిల్‌లో హైదరాబాద్‌లోని పరిపాలన సిబ్బంది కళాశాల ప్రధానోపన్యాసకులు శ్రీ ఎన్. వి. సేన్ అధ్యక్షతన నియమించిన సంఘం నేడు తన పౌరవిమానాయాన వ్యవహారాల మంత్రి దాకర్ కిరణ్‌సింగ్‌కు నివేదికను సమర్పించింది. ఇండియన్ ఎయిర్ లైన్స్ సంస్థ పరిపాలన వ్యవస్థను బాగా వికేంద్రీకరించాలని నిర్ణయాలు తీసుకొనే సందర్భంలో ఉద్యోగ ప్రతినిధులకుకూడా పాత్ర కల్పించాలనీ ఈ సంఘం సిఫార్సు చేసింది. సంస్థ కార్యకలాపాలకు సంబంధించి దీర్ఘదృష్టి ప్రణాళిక అవసరమని ఈ సంఘం అభిప్రాయపడింది. పని తత్వరంగం నిర్వహింపవలసిన పాత్రను దృష్టిలో పెట్టుకొని సిఫారసులు చేసినట్లు ఈ సంఘం నివేదికలో పేర్కొన్నారు.

బంగ్లాదేశ్ సమస్యపై ఉగాండా అధ్యక్షునితో మంత్రి గోఖలే చర్చలు

కంపాలా, సెప్టెంబరు 17 (పి.టి.ఐ)

బంగ్లాదేశ్ శరణార్థుల సమస్యపై [illegible] తీసుకోవడమే ప్రధాన శ్రీమతి ఇందిరా గాంధీ పంపిన జాతీయ కేంద్రమంత్రి మంత్రి శ్రీ హెచ్. ఆర్. గోఖలే మొన్న అందజేశారు.

ఉగాండా అధ్యక్షుడు ఈదీ అమీన్ రెండురోజుల పర్యటనకై నిన్న ఫ్రాన్స్ బయలుదేరి వెళ్ళటంవల్ల ఈ సందేశాన్ని తాత్కాలిక అధ్యక్షుడికి అందజేయడం జరిగింది.

ఉగాండా తాత్కాలిక విదేశాంగశాఖ మంత్రి అస్టాసియస్ గాయిదేతోకూడా శ్రీ గోఖలే బంగ్లా శరణార్థుల సమస్యపై చర్చలు జరిపారు.

సత్వరంగా తూర్పు, కేంద్ర ఆఫ్రికాల పర్యటనకై తాను బయలుదేరడానికిగల కారణం అయా రాజ్యాల అధినేతలు తూర్పు బెంగాల్ సమస్యపై పాకిస్తాన్ పక్షపాత రాజకీయపరిష్కారం కుదుర్చుకొనేందుకై ప్రత్యక్షంగానూ పరోక్షంగా అంతర్జాతీయ సదస్సుద్వారా ఒత్తిడి తెచ్చి ఒప్పించే వీలు కలుగజేయడంకోసమేనని శ్రీ గోఖలే అన్నారు.

రూపాయల రాకను ముందుగానే తెలుసుకొని ఏర్పాట్లు అవసరం

ఇరిగేషన్ మంత్రిత్వశాఖ కమిటీ సిఫారసు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 17 (యుఎన్ఐ)

జాతావరణ పరిశోధనలకు సంబంధించిన పరికరాలతో విమానాలు అవసరమని తుపానుల రాకను ముందుగా తెలుసుకోవటానికి ఈ విధమైన ఏర్పాట్లు చేసుకోవాలని ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి శాఖలకు సంబంధించిన ఒక కమిటీ సిఫారసు చేసింది.

తుఫానులవల్ల జననష్టం, ఆస్తినష్టం విపరీతంగా జరగకుండా చేయడానికి ఇటువంటి ఏర్పాట్లు అవసరమని కమిటీ భావించింది.

దాడులకు ఎదుర్కొనే శక్తి తనకుకలదని బ్రహ్మానందరెడ్డి వ్యాఖ్య

హైదరాబాద్, సెప్టెంబర్ 17

ఎన్ని దాడులు జరిగినా నన్ను నేను రక్షించుకోగలను. అశక్తి నాకు లేదు" అని ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి ఒక సాయంకాల వార్తాపత్రిక సంపాదకునితో అన్నారు.

ముఖ్యమంత్రిగా బ్రహ్మానందరెడ్డి అవలంబించిన విధానాలను గత ఎన్నికలలో తీవ్రంగా విమర్శించిన వివరాలు శ్రీ మసీర్ జమాల్ ప్రస్తావన చేయగా ఆయన వివరంగా సమాధానమిచ్చారు.

రాష్ట్రపతి పాలనకు పరిస్థితి దారితీయడం వల్లనే పదవీ త్యాగం చేసినందుకు అభినందించడానికి శ్రీ మసీర్ జమాల్ ఆయనను కలిసారు.

వరంగల్ వైద్య కళాశాల విద్యార్థి సంఘం వివరణ

వరంగల్, సెప్టెంబర్ 17

గాంధీ మెడికల్‌కాలేజి విద్యార్థులపైన ఉస్మానియా విశ్వవిద్యాలయ అవరణలో విద్యార్థులపైన జరిగిన దాడులను కాకతీయ వైద్యకళాశాల విద్యార్థి సంఘం ఖండిస్తున్నదని ఆ సంఘటనలకు విద్యార్థి వసతి కార్యకర్తలని ఆరోపించలేదని, ఆ విధంగా ఆరోపించినట్లు ఈనెల 12న తీసివేసినవి నరికాదని ఆ కళాశాల విద్యార్థి సంఘం ఆధ్యక్షుడు ఉపాధ్యక్షుడు ప్రధాన కార్యదర్శి ఒక ప్రకటనలో స్పష్టీకరించారు.

త్వరపడండి — త్వరపడండి

మీకు కావలసినవి తీసుకోండి

స్టాక్సు అయిపోయే వరకు ఎంపిక రకాలపై

5% నుండి 25% తగ్గింపు

ఇప్పుడే పచ్చాలు

కాలి. సింధీ ధోవతులు
కాలి-సింధీ చీరెలు
కాలి-కట్ చీరెలు
కాలి-సిల్క్ చీరెలు

మరియు కొత్తగా ప్రవేశపెట్టిన

కాలి-జెమ్ చీరెలు
కాలి-స్టార్ చీరెలు
కాలి-స్టార్ షర్టింగ్
కాలి-స్టార్ డ్రెస్ వస్త్రాలు

అన్నీ మీకు, మీ కుటుంబాలకు గలవు

విచ్చేయండి:

cali-cloth®

మిల్స్ సొంత షో రూమ్
4-1-881, అబిడ్‌రోడ్, హైదరాబాద్.

నడుచుటకు తేలికైనవి
బాటా క్రిస్టలైట్

బాటా వారిచే శిల్పితమైన నూతన "క్రిస్టలైట్ కాంఫర్ట్" తొలి ప్రయత్నములోనే మీ పాదములకు ఏదో ప్రత్యేకతని సమకూరుస్తాయి. అవి పాదముల చుట్టూ చల్లదనం గాలి సరుపాయమును చేకూర్చి చిత్రమైన సులభగతికి తోడ్పడతాయి. ఈ కాలమునకు తగిన ఉత్సాహము నిచ్చెడి సొగసైన ఫ్యాషన్స్. ఇవిగో నాలుగు మాదిరిలు వీటిని రోజంతా తొడిగి ప్రతి నిముషం ప్రేమ పూరితం కానిండు.

క్రిస్టలైట్ 34 రూ॥ 15.95
క్రిస్టలైట్ 23 రూ॥ 15.95
క్రిస్టలైట్ 73 రూ॥ 18.95
క్రిస్టలైట్ 28 రూ॥ 18.95

Bata

FAILED YOUR S.S.C.?

Look! There is no need to be frustrated over your failure. Let US help YOU get through your High School with our specialised tuition either in the Regular, Postal or Affiliated category. Join us immediately and complete the Osmania Matriculation Examination in March 1972. You need learn only 5 simple subjects and classes are running in full swing. There is the option of studying in whichever medium (English, Urdu, Hindi or Telugu) you desire. Confide in our guidance to be your success and waste no time. We run separate classes for Boys, Girls and Employees. For further particulars remit Re. 1/- by M.O. or contact us personally or ring 34936.

PEOPLE'S TUTORIAL COLLEGE
GUNFOUNDRY ROAD, HYDERABAD.

మీరు కూడ విశ్వసించవలెను!

మీరు యవ్వనములో ఎలాంటి తప్పుడు మార్గముల పడబినట్లో లేక తప్పుడు పనులు చేసి యవ్వనము వృధాచేసికొనిన తర్వాత బాహ్యావలంబనము వలన కలిగెడి బాధలకు బాధపడుతుంది. నరములు బలహీనత, స్త్రీ, పురుషులకుగల గుప్తాతిగుప్తమైన రోగములను అనుభవముతో బాగుచేయగల డాక్టర్

యం. ఐ. చౌదరి (ఆర్ ఎం పి) గారిని వెంటనే కలుసుకొని కోల్పోయిన జీవితమును పునః సంపాదించుకొని సుఖపడుడు

సమయము:- ఉ॥ 8-00 నుండి సా॥ 6 గంటలు

వద్ద :- రాయల్ డిస్పెన్సరీ

రామబాగ్ రోడ్, నవరంగ్ సినిమాహాల్ ఎదుట మొదటి అంతస్తు హై. ఆ. వ.



ఎగుమతుల విషయంలో విశ్వసనీయత చేసినందుకు ఇజ్జత్ మీ. బహుమతి పొందింది

రోడ్‌మాస్టర్ ఇండస్ట్రీస్ ఆఫ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, రాజపురా (పంజాబ్)

తళ తళ లాడే తెలుపు ఇస్తుంది రిన్



హైదరాబాదు, తెలంగాణాలలో మాత్రమే లభిస్తుంది.

రిన్ సబ్బు కాదు. అది బట్టల నుతికే ఒక నవీన క్రొత్త పౌడరు. రసాయనిక డిటర్జెంట్ బిళ్ళ. ఏ సబ్బు కన్న, 50% ఎక్కువ బట్టల నుతకటం వల్ల రిన్ వల్ల చాలా అదా. రిన్ వల్ల అధిక ప్రయోజనం పొందాలంటే, గాలి బాగా ఆడే పెట్టెలో దానిని ఉంచండి. మీ ఇంట్లో బట్టల కన్నిటికీ రిన్ వాడండి. వాటికి ఎంత తళతళలాడే తెలుపు వస్తుందో చూడండి.

హస్తి ప్రమాణమైన ఉతుకు

రిన్ సబ్బుకన్న 50% మిన్నగా బట్టలను ఉతుకుతుంది!

హిందుస్తాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పత్తి

ఆఖరు వేలం

లాలాగూడ, తుకారాం గేటువద్ద వున్న దేశవాళి పెంకుటిల్లు నం: 10-6-537, స్థలంతో 19-9-71 తేదీ ఉదయం 9-0 గంటలకు స్వాధీనంతో వేలం వేయబడును

అబ్దుల్ గఫార్ అండ్ సన్స్
ఆక్షనీర్స్, చత్తాబజార్,
హైదరాబాద్
ఫోన్. 411-2

(Khan & Sons)

స్వాధీనంతో ఆఖరు వేలం

చుడిబజార్‌లోషల్డ్‌ఖిమ్ వద్ద (రేవు 19-9-71) ఉదయం 10-00 గంటలకు

ఒక మంగళూరు పెంకుటిల్లు నెం. 14-9-400 అన్ని సౌకర్యములు గలవు అట్టి ఇంటిని తేదీ సమయం ప్రకారం మాచే వేలం వేయబడును.

వివరాలకు సంప్రదించండి:

సుప్రీమ్ ఆక్షనీర్స్ (రిజిష్టర్డ్)
అగవుర్, మెయిన్‌రోడ్, హైదరాబాద్ -

ఆభరణాల వేలం

ఆదివారం 19-9-71 తేదీ
ఉదయం 10-00 గంటలు

హోటల్ ద్వారక

రాజ్‌భవన్ రోడ్, హైదరాబాద్
అమూల్యమైన వజ్రములు, వైఢూర్యములు ముత్యములు, పగడములు, రూబీస్‌లు పొదిగిన ఆభరణాలు అందమైన సమూనాలో గలవు.

పరిశీలన: ఆదివారం ఉ 9-00 నుండి

మోహిత్ బ్రదర్స్
(రిజిష్టర్డ్)
ఆక్షనీర్స్

ప్రకటన

ఇందుమూలముగా సమస్త జనులకు తెలియపరచడము ఏమనగా నాకెల్లింటు కొమరవెల్లి దుర్గాప్రసాదు మైనరుగారు డైనుకొమరవెల్లి లింగం వగైరా బుర్రయ్య పౌ: సిద్దిపేటగారు ఎస్. నెం. 1176/అ దక్షిణ అర్ధ ఏకరు (20 గుంటలు) వారే సిద్దిపేటలో గల్లి వద్దెల్లి జైశంకరు వగైరా పౌ: సిద్దిపేటగారివద్ద కరీదు [illegible] కొనుటకు ఇట్టి భూమిపై ఎవరి [illegible] అధికారము హక్కువున్నా [illegible] 8 రోజుల లోపుగా వారికి [illegible] ఆక్షేపణ తమలు నా కార్యాలయమునకు వచ్చి తెలియచేయగలరు. తదుపరి ఎవరి ఆక్షేపణగూడ వచ్చుటకు వెల్ల వేరదు.

ఇట్లు
కె నాగభూషణము
అడ్వకేటు, బి కాం ఎల్. ఎల్ బి.
సిరిసిల్ల

(R-4964)

వేలం అమ్మకం

మదీనా అక్షన్‌హాల్, మదీనాలింగంలోపల
హైదరాబాద్

పడగొట్టిన భవనం యొక్క మంచి స్క్రాంబ్లింగ్స్ అనగా కొయ్య దూలములు 12×6×2 అడుగులు వాసాలు 4×8×12 అడుగులు 2×4×10 అడుగుల గాజర్స్ రీపరు తలుపులు కిటికీలు; వెండిలెట్రు వల్లిల తలుపులు టింక్‌షిల్లు. పాబాద్ రాళ్ళు. గ్రాండ్లు, అంగరస్సు, ఇనికాలు, బాబే తయారీ పర్నిచర్; ఆఫీసు టేబుల్స్, కుర్చీలు పోకేసులు, కౌంటరు- బరన్ సేఫ్ బ్రాకరీ సింగర్ మిషను ఇతర గృహోపయోగవస్తువులు 19-9-71 తేదీ ఆదివారంఉదయం 10-00 గంటలకు వేలం వేయబడును.

మహమ్మద్ మహబూబ్
తండ్రి లేట్ హాజీమహమ్మద్‌చంద్
గవర్నమెంట్ పట్టా హోల్డర్
అక్షవీర్లు ప్రొపయిటర్:మదీనాఅక్షన్‌హాల్
ఫోన్: 43977

(Khan & Sons)

పారిశ్రామికోత్పత్తికి ఏర్పడ్డ అవరోధాల తొలగింపునకు చర్యలు

ధరలు, వేతనాలు, పరపతి విధానాలపై మంత్రివర్గ ఉపసంఘం పరిశీలన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 17 (యుఎన్‌ఐ)

వారి శాఖలకోత్పత్తిలో ఏర్పడిన పనితనతను తొలగించడానికై పరపతి పొదుపు చర్యలపై అడ్డంకులగూర్చి పునఃపరిశీలించడంతోపాటు అనేక అరికట్ట చర్యలను ప్రభుత్వం వచ్చే కొద్దిరోజుల కాలంలోనుగైకొనునున్నది.

కేంద్ర మంత్రివర్గపు రాజకీయ వ్యవహారాల ఉపసంఘం నిన్న సుమారు మూడున్నర గంటలసేపు సమావేశమై దేశం ఎదుర్కొంటున్న తీవ్ర ఆర్థిక సమస్యలను గూర్చి చర్చించినదని, పారిశ్రామికోత్పత్తి బాగా పడిపోవడంవల్ల తీవ్ర ఆందోళన వ్యక్త పరిచినదని తెలుస్తున్నది.

బంగాదేశ్ సమస్యవల్ల ఏర్పడిన తీవ్ర పరిస్థితి దృష్ట్యా ఉత్పత్తికి ఏర్పడిన అవరోధాలను తొలగించడానికి గైకొనవలసిన చర్యలనుగూర్చి ప్రధానంగా చర్చించినట్లు తెలుస్తున్నది.

ప్రభుత్వం త్వరలో ప్రకటించనున్న పరపతి విధానం ప్రభుత్వపు యోచనా సరళిని ప్రతిబింబించగలదనితెలుస్తున్నది.

ఆర్థిక మంత్రి శ్రీ వై. బి. చవాన్, రక్షణ మంత్రి శ్రీ జగజీవన్‌రామ్, వాణిజ్య మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం, విదేశ వ్యవహారాల మంత్రి శ్రీ స్వరణ్ సింగ్, పారిశ్రామికాభివృద్ధి మంత్రి శ్రీ మొయినల్ హక్ చౌదరి కార్మిక మంత్రి శ్రీ ఖాదిల్కర్ ఈ సమావేశానికి హాజరైనారు.

అఖరు వేలం

ఆదివారం 19-9-71 తేదీ ఉదయం 10-10 గంటలకు అడిక్‌మెట్ బజార్; మెయిన్‌రోడ్ జామా ఉస్మానియా రైల్వే స్టేషన్ దగ్గరలో వున్న 6పాట్లు మరియు షావులు స్వాధీనంతో సహితంగా వేలం వేయబడును.

గుడ్‌లక్ ఆక్షనీర్స్
ఫోన్ నెం: 45612

(B.A.P.)

ఆంధ్రప్రదేశ్ ఖాదీ విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డు

కాచిగూడ; హైదరాబాద్.

ప్రకటన

ప్రాన్ వనపులు అమ్మకమునకు (తూనిక వర్తకులపైన) 25-9-71 తేదీ వరకు కొటేషన్లు కోరుచున్నారు

సీల్డ్ కొటేషను: ఏ పి ఖాదీ విలేజ్ ఇండస్ట్రీస్‌బోర్డులో 1-10-71 తేదీన తెరువబడును.

వనపులు కొటేషన్ల నిర్ణీత సమయానికి ఒకరోజుముందుగా పనివేళలలో చూచుకోవచ్చును.

కె నయ వర్మాద్
ఫీల్డ్ ఎగ్జిక్యుటివ్ ఆఫీసర్

దసరాకు కొత్త స్టాక్

ప్రాక్స్, లుంగీసెట్స్ బెల్ బాటమ్స్, బాబానూట్లు, గురుష్టర్స్, స్వెట్టర్లు:

సంతానీస్
కిడ్డీస్ బజార్

బృందావన్ హోటల్ ఎదుట.
స్టేషన్ రోడ్: హైదరాబాద్.

ప్రతి రు: 25/-లు అంతకుపైన చేసిన కొనుగోళ్ళకు ఉచితబహుమతి పొందండి

లాహోరు జైలులో ఖైదీల తిరుగుబాటు

సోర్సు దహనం

కొన్ని బాకులు ధ్వంసం

లాహోర్ సెప్టెంబర్ 17 (రాయిటర్)

లాహోర్ జైలులోని పందలాదిమంది నేరస్థులు నిన్న జైలు గార్డులపై దాడిచేసి, జైలు గార్డులపై దాడిచేసి, జైలు సోర్స్‌కుటీరం లోని నేరస్థులు ఇంటిబాకులను ధ్వంసం చేశారు

ఈ సంఘటనలో ఎవరినీ గాయపడినట్లు తెలియదు జరిగిన సమగ్ర వివరాలను పాకిస్తాన్ అధికార వర్గాల వెంటనే చేయలేదు ఈ జైలులో ఉన్న నేరస్థులసంఖ్య ఎంతనేను వందలు జైలులో ఘర్షణకు దిగారని. అకస్మాత్తుగా సమావేశమైనారని సోర్సుకు నిర్వహించేవారని పోలీస్ అధికారులు 24 గంటలపై నేరారోపణ చేశారు

జైలులో కొట్టాట జరుగుతున్న సమయంలో జైలు చుట్టూరా గట్టి పోలీస్ బందోబస్తు చేశారు జైలును పరిశీలించారని ప్రధానమైన అధికారులను అధికార వర్గాలు ఖండించాయి

జైలులో పరిస్థితిని నర్దుమణచిన తరువాత ఎనమిది వంది నక్సలు ఖైదీల ప్రతినిధివర్గం రాష్ట్రీయ జైళ్ళ ఇన్‌స్పెక్టర్ జనరల్‌ను కలుసుకొని జైలు వార్డర్ల ప్రవర్తన బాగాలేదని, నరియైన ఆహారాన్ని ఇవ్వడంలేదని, వైద్య సౌకర్యం కూడా సరిగాలేదని విన్నవించుకున్నారు

జైలు అధికారులు ఖైదీలనుండి దిబ్బలాగుతున్నారని వలకబడిగల ఖైదీలను సరిగా చూచి ఇతరులతో పారిపోయియుతున్నారని కూడా వారు తెలియజేశారు లంచాలు ఇచ్చిన ఖైదీలకు కలగజేసే సౌకర్యాలను ఇతరులకు కలుగజేయకపోవడం మిగతా వారి పట్ల చెడుగా ప్రవర్తించడమే ప్రధాన ఇబ్బందులకు కారణమని కొందరు ఖైదీల బంధువులు తెలిపారు

గత వారం 19వ తేదీన ఈ జైలులోనే ఖైదీలకు జైలు గార్డులకు కొట్లాట జరుగగా పోలీసులు కాల్పులు జరిపారు ఇద్దరు ఖైదీలు చనిపోయారు. ఒక ఖైదీ గాయపడినాడు

హరిజన కాలనీకి శంకుస్థాపనకై కేంద్రమంత్రి ఆహ్వానం

సికింద్రాబాద్, సెప్టెంబర్ 17

కంటోన్మెంట్ ప్రాంతం హరిజనులకోసమే నిర్మించనున్న కాలనీకి శంకుస్థాపన చేయవలసిందిగా కోరుతూ భారతీయ హరిజన కాంగ్రెస్ కమిటీ తరపున కేంద్ర వాణిజ్య మంత్రి శ్రీ సి సుబ్రహ్మణ్యానికి ఒక మెమొరాండం సమర్పించినట్లు శ్రీ జి ఎం స్వామి ఒక ప్రకటనలో తెలిపారు

నాగర్‌కర్నూల్ ప్రాంత రైతులకు తక్కావీ రుణాల పంపిణీ

(ఆంధ్రభూమి విలేకరి)

నాగర్ కర్నూల్, సెప్టెంబర్ 17

అత్యవసర సమయాలలో ఇచ్చే రుణాల పథకంక్రింద 1200 మంది రైతులకు ఒక్కొక్కరికి 60రూపాయల చొప్పున పంపిణీ చేసినట్టు నాగర్‌కర్నూల్ తహసీల్దారు శ్రీ ఎ వి. ఎస్. శాస్త్రి తెలిపారు రెండు రోజులలో మొత్తం 47వేల రూపాయలను రైతులకు పంపిణీ చేసారు.

నాగర్‌కర్నూల్ సమితిలో రోడ్ నిర్మాణం

(ఆంధ్రభూమి విలేకరి)

నాగర్‌కర్నూల్, సెప్టెంబర్ 17

ఆగస్టు మూడవ వారంలో కురిసిన వర్షాలవల్ల ఈప్రాంతం రైతులు ఎంతో సంతృప్తి చెందారు వర్షాలు వచ్చినచే వచ్చి తిరిగి మాయమైపోయాయి సవ నవలాడి వలసిన వంట మొక్కలన్నీ ఎండిపోయినందున ప్రజలు ఆందోళన చెందుతున్నారు

వస్తున్న కాలిక పరిస్థితుల దృష్ట్యా ఈ ప్రాంతంలో 82500రూపాయల వ్యయంతో ఆదర్శ గ్రామ కార్యక్రమాలను చేపట్టారని సమితికి అధ్యక్షుడు శ్రీ బి బంగిరెడ్డి తెలిపారు దీనికి కోడు మైనర్ ఇరిగేషన్ పథకాలకై యాభైవేల రూపాయలు మంజూరు చేసారు.

వెంకటేశ్వర పెరువాళ్ళ బ్రహ్మోత్సవం

హైదరాబాద్, సెప్టెంబర్ 17

సికింద్రాబాద్‌లోని శివాజీనగర్‌కోనేరు వీధి శ్రీ వెంకటేశ్వర పెరుమాళ్ల వార్షిక బ్రహ్మోత్సవాలు మంగళవారం 21వ తేదీనాడు సాయంకాలం అంకురార్పణంతో ప్రారంభమవుతున్నాయి

బుధవారంనాడు ఉదయం ధ్వజారోహణం. మంగళవారం పరకు వివిధ వాహన సేవలు, బుధవారంనాడు రథోత్సవం, గురువారంనాడు ధ్వజ అవరోహణం ఆదివారం 26వ అక్టోబర్‌నాడు తిరుప్పావడై ఉత్సవం జరుగుతాయి. రోజూ హోమం పారాయణం అర్చనలు ప్రసాద వినియోగం జరుగుతాయి. ఉత్సవాలలో పాల్గొనదలచిన వారు సేవలు జరిపించదలచిన వారు ముందుగా కార్య నిర్వాహకాధికారిని సంప్రదించాలి

యుద్ధ సాటివంలో సాటిలేని వైజయంతి

మద్రాస్, సెప్టెంబర్ 17 (యు. ఎన్. ఐ)

ఆవడి ఫ్యాక్టరీలో ఉత్పత్తి అయ్యే మధ్యరకం టాంకు "విజయంత," యీ ఫ్యాక్టరీ ఏర్పాటుకు సహాయంచేసిన విదేశీ కంపెనీ తయారుచేసే టాంకులకన్నా ఉత్తమ ప్రమాణాలు కలదిగా దక్షిణాసియాదని రక్షణ ఉత్పత్తి వ్యవహారాలమంత్రి శ్రీ వి. సి. శుక్లా మొన్న ఇక్కడ అన్నారు.

"విజయంత"లో వాడే విడిభాగాలలో 85 శాతం దేశంలోనే తయారవుతున్నాయని మంత్రి చెప్పారు.

ఈ ఫ్యాక్టరీలోని కార్మికుల విధి నిర్వహణలో చూపుతున్న శ్రద్ధను ఆయన పశంసించారు

సైనిక దళాల కర్మాగారాన్నిచూడా మంత్రి సందర్శించారు.

కలువల ప్రాజెక్టు ముంపు ప్రాంత రైతులకు నష్ట పరిహారం చెల్లింపు

(ఆంధ్రభూమి విలేకరి)

హనుమకొండ సెప్టెంబర్ 17

హనుమకొండ తాలూకాలోని కాజీపేట గ్రామంలో కలువల ప్రాజెక్టు నిర్మాణానికై 1964లో దాదాపు 70 ఎకరాల భూమిని ప్రభుత్వం తీసుకున్నది. ఆ భూమి యజమానులకు నష్టపరిహారంగా మంజూరైన 60 వేల రూపాయలను కరీంనగర్ రివిన్యూ డివిజనల్ అధికారి శ్రీ కె సత్యనారాయణ హనుమకొండ తహసీల్దారు శ్రీ కె దయాకరరావు ఇటీవల పంపిణీ చేసారు

ప్రకృతి సంపదలపై పరిశీలన నిర్వహణకు నిపుణుల సంఘం

న్యూఢిల్లీ సెప్టెంబర్ 17

దేశంలో ప్రకృతి సంపదకు సంబంధించిన వివరాలు తెలుసుకొనేందుకు నిర్వహించే పరిశీలన కార్యక్రమాలపై అధ్యయనం నిర్వహించేందుకు కేంద్ర ప్రణాళిక సాంకేతిక వ్యవహారాల శాఖ ఒక సంఘాన్ని నియమించింది ఏడు మంది నిపుణులతో కూడిన ఈ సంఘానికి ప్రణాళిక సంఘం సభ్యులు శ్రీ ఎం ఎస్ పడక్ అధ్యక్షులుగా ఉంటారు

ఈనెల 22వ తేదీన జరిగే ఈ సంఘం జిల్లాలు మొదటి సమావేశాన్ని కేంద్ర ప్రణాళిక, వైజ్ఞానిక సాంకేతిక వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం ప్రారంభిస్తారు

అలహాబాద్ హైకోర్టులో ప్రప్రథమంగా హిందీలో న్యాయ మూర్తి తీర్పులు

అలహాబాద్, సెప్టెంబరు 17 (పి టి ఐ)

అలహాబాద్ హైకోర్టులో నిన్న ప్రప్రథమంగా న్యాయ మూర్తి శ్రీ కె బి అస్థానా తన తీర్పులను హిందీలో చెప్పి రాయించారు.

ఇప్పటివరకూ హైకోర్టులో తీర్పులను ఇంగ్లీషులోనే రాసి తప్పనిసరిచటం జరుగుతూ వచ్చింది.

నేడు మాతృ భాషయమూర్తి శ్రీ అస్థానా మూడు కేసులలో తన తీర్పు తప్పు హిందీలోనే చెప్పి రాయించారు

సంఘటితం కావాలని వెనుకబడిన వర్గాలకు గౌరవచ్చున్న సూచన

అనంతపురం సెప్టెంబర్ 17

ఆర్థిక, రాజకీయ వ్యవస్థాపరంగా వెనుకబడిన కులాలన్నీ, సంఘటితం కావాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి శ్రీ ఎం వి కృష్ణ రెడ్డి గారు గౌరవచ్చున్న ఉద్బోధించారు

ఇటీవల కర్నూలు పేరా టయిన జిల్లా వెనుకబడిన తరగతుల సంఘ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ ఆయన పైవిధంగా అన్నారు

వెనుకబడిన వర్గాల హక్కుల పరిరక్షణ విషయంలో రాజ్యాంగ రచనలో జరిగిన లోపాన్ని సరిదిద్దనంతకాలం ఈ కులాల అభివృద్ధి అసాధ్యమని అయన అన్నారు తమ పురోభివృద్ధికై అవసర చర్యలు గైకొనే విధంగా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావడానికై సంఘటిత శక్తిగా రూపొందాలని అయన వెనుకబడిన కులాల వారిని అర్థించారు

అగ్ర వర్ణాల వారితో వెనుకబడిన కులాలవారు ఎట్టి వివాదంలేదని అయితే తమ హక్కుల సాధనకై వెనుకబడిన వర్గాల వారు పోరాటం సాగించవలసిన అవసరం ఉన్నదని విధానసభ సభ్యుడు శ్రీ బి రత్నాకరావతి అన్నారు ఇతర వర్గాల వారితో సహా వెనుకబడిన తరగతుల వారు కూడా రాజకీయాధికారాన్ని పొందితే తప్ప వారికి రక్షణ ఉండదని అయన అభిప్రాయపడ్డారు

విధాన పరిషత్తు సభ్యులు శ్రీ పి రాజగోపాల నాయుడు తదితరులు ప్రసంగించారు

న్యాయవాది శ్రీ కె సిద్దయ్య అధ్యక్షత వహించారు

శ్రీ బయ్యన్న అతిథులకు స్వాగతం చెప్పారు

ఎద్దేనెల ఆరు వారంలో జిల్లా వెనుకబడి తరగతుల మహాసభ నిర్వహణకై ఈ క్రింది వారితో ఒక ఆహ్వాన సంఘాన్ని ఏర్పాటు చేసారు

శ్రీ యుతులు ఎస్ యాగంటి (అధ్యక్షుడు) టి బయ్యన్న (కార్యదర్శి) కె సిద్దయ్య ఎస్. నారాయణరావు. ఎ అదివ్వ లోనప్ప ఎం రంగనాయకులు టి సిద్దప్ప, కడంగి ఆంజనేయులు (సభ్యులు)

కర్నూలులో

కర్నూలు వచ్చేనెల ఆరవ వారంలో జిల్లా వెనుకబడిన తరగతుల మహాసభ నిర్వహణకై ఈ క్రింది వారితో ఆహ్వాన సంఘాన్ని ఏర్పాటు చేశారు

శ్రీయుతులు ఎం హొకటయ్య (కన్వీనరు) కె రామకృష్ణగౌడ్ టి నరసింహులు గౌడ్, కె అయ్యన్నగౌడ్ (సభ్యులు)

దురాకళా నాట్యమండలి నూతన కార్యవర్గం

హైదరాబాద్ సెప్టెంబర్ 17

స్థానిక దుర్గా నాట్యకళా మండలి నూతన కార్యవర్గ సభ్యులుగా ఈ క్రింది వారు ఎన్నికైనారు

